

గ్రామ పరిపాలనా అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

● కలెక్టర్ కుమార్ దీపక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, మే21(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈనెల 25న జరుగనున్న గ్రామ పరిపాల అధికారుల పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కారాయలయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, రాజస్వ మండల అధికారి శ్రీనివాస్‌రావులతో కలిసి జిల్లా వైద్య, విద్య ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్, సమాచారశాఖల అధికారుల పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించే గ్రామ పరిపాలన పరీక్షను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. 25న జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, అగ్నిమాపక శాఖ అధికారి రమేశ్ బాబు, విద్యుత్‌శాఖ ఎస్ఈ రమ్యశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

ఏసీపీకి టీఎన్‌జీవో నాయకుల వినతి

జైపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తిరుపతిపై మంగళవారం మంచిర్యాలలో ప్రెస్‌మీట్ పెట్టి అకారణంగా అసత్య నిరాధార ఆరోపణలు చేసిన మాదిగ హక్కుల దండోరా నాయకులపై చర్యలు తీసుకోవాలని బుధవారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌కు టీఎన్‌జీవో నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోఎస్ మంద మర్రియూనిట్ అధ్యక్షుడు సుమన్ మాట్లాడుతూ ఆర్‌ఐ తిరుపతిపై అనవసరంగా కొందరు ఆరోపణలు చేస్తున్నారని ఇవన్నీ నిరాధారమైన వని, కేవలం కక్షపూరితంగా చేసిన ఆరోపణలు అని పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో మంద మర్రి యూనిట్ కార్యదర్శి సతీష్, సభ్యు లు రవిచందర్, ప్రసాద్, సత్యనారాయణ, ఉదయ్ కుమార్, స్వామి, అపర్ణ దేవి, కళాశిల్ప, రజిత, విజయ్, తిరుపతి, రాజన్న పాల్గొన్నారు.

రాయితీపై పచ్చిరొట్ట ఎరువులు..

లక్షెట్టిపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జెండావెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రాయితీపై 200 క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని లక్షెట్టిపేట వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తెలిపారు. జనుము విత్తనాలు 40కిలోల బ్యాగు ధర రూ. 5202 దీనిని 50శాతం రాయితీపై అందజేస్తామన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు ఈనెల 22నుంచి వ్యవసాయ విస్తరణ అధికారికి ఆధార్, పట్టాపాస్‌బుక్ జిరాక్స్‌తో సంప్రంచి రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు తీసుక వెళ్లాలన్నారు. చేసుకోవాలని అన్నారు.

గిరిజన భూములకు సాగు కళ..

● ఇందిరా గిరివికాసం పథకంతో లబ్ధి
● 16 మండలాల్లో ఏజెన్సీ స్థలాల సాగు లక్ష్యం
● ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించిన గ్రామీణా భివృద్ధిశాఖ
● జిల్లాలో పలు యూనిట్లకు శ్రీకారం



వెన్నెల మండలం మన్నెగూడెంలో బోరు వేస్తున్న గ్రామీణాభివృద్ధి అధికారులు (ఫైల్)

మంచిర్యాల, మే 21 (ఆంధ్రజ్యోతి): గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. అడవిబిడ్డల భూములను సస్యశ్యామలంగా మార్చడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేయనుంది. భూములు ఉండి, ఇంతకాలం సాగు చేయలేని వారికోసం ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందిరా జల గిరివికాసం పేరుతో శ్రీకారం చుట్టింది. పథకంలో భాగంగా తొలుత ఇంటి గ్రేటెడ్ ట్రైబల్ డెవలప్ మెంట్ ఏజెన్సీ(ఐటీడీఏ) పరిధిలో ఉన్న భూములు గల గిరిజనులను ఈ పథకంలో భాగ స్వాములను చేయనుంది. గిరివికాసంలో భాగంగా గిరిజనులందరికీ పథకం వర్తింపజేయగా, ప్రస్తుత ప్రభుత్వం అందుకు భిన్నంగా మొదట అర్హులైన గిరిజన రైతులకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గిరిజనుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. గిరి వికాసం పథకంతో ఇంతకాలం నీటి సదుపాయం లేక బీడు వారిన భూములకు నీటివసతి, విద్యుత్ మోటార్ ఏర్పాటు చేయడం ద్వారా తిరిగి సాగులోకి తేనున్నారు.

పథకానికి ఎంపిక ఇలా...

గిరి వికాసం పథకంలో చేరేందుకు భూములు కలిగిన గిరిజన రైతులు అర్హులు. కనీసం ఇద్దరు రైతులు కలిసి సాగు చేసుకు నేందుకు ప్రభుత్వం సహాయ, సహకారాలు అందజేస్తుంది. ఇద్దరు రైతులకు కలిపి కనీసం ఐదెకరాలు ఒకేచోట భూమి ఉంటే పథకాన్ని అమలు చేస్తారు. ఒక్కొక్కరికి ఎంత భూమి ఉన్నా కనీసం రెండున్నర ఎకరాల చొప్పున పరిగణలోకి తీసుకుంటారు. అలా ఇద్దరి పేరిట మొత్తంగా ఐదెకరాలు సాగులోకి వచ్చేలా చర్యలు చేపడతారు. ఒకే రైతుకు ఐదెకరాలు పైబడి ఉన్నా అందులో రెండు న్నర ఎకరాలు, అలాగే దాన్ని ఆనుకొని ఉన్న మరో రైతుకు చెందిన రెండున్నర ఎకరాలు తీసుకుంటారు. పథకంలో కనీసం ఇద్దరు రైతులను ఎంపిక చేస్తుండగా, గరిష్టంగా ఎంత మంది నైనా చేరుస్తారు. ఇద్దరు రైతుల కంటే ఎక్కువ సంఖ్యలో భూములు కలిసి ఉన్నచోట గ్రూపులుగా విభజించి పథకం అమలు చేస్తారు. అలా ఐదెకరాల చొప్పున ఒక గ్రామంలో ఉన్న భూములన్నీ పథకంలో చేర్చి నీటి సదుపాయం కల్పిస్తారు. పథకంలో చేరేందుకు రైతుల పేరిట ఉన్న భూమి పట్టా, అసైన్డ్ ఏదైనా పాసుపుస్తకాలు తప్పని సరిగా ఉండాలి. అలాగే ఏజెన్సీ ఏరియాలో జన్మించిన గిరిజన కులస్థుడై ఉండాలి.

పథకం అమలు ఇలా...

ప్రతి ఐదెకరాల భూమిని సాగులోకి తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధిశాఖ ద్వారా గిరి వికాసం పథకాన్ని అమలు చేస్తుంది. మొదట నీటి వసతుల కోసం భూపరీక్షలు చేయించి, ఇద్దరి భూములకు ఉపయోకరంగా ఉండేలా బోరుబావి నిర్మిస్తారు. అనంతరం సమీపంలో (ఎంతదూరమైనా)ని విద్యుత్ ప్రసారం నుంచి త్రీఫేజ్ లైన్ ఏర్పాటు చేసి, కనెక్షన్ ఇస్తారు. ఇందు కోసం ఎన్ని స్తంభాలు అవసరమైనా ప్రభుత్వపరంగా.. మిగతా 7లో

వై జంక్షన్ వద్ద టోల్‌గేట్ ఎత్తివేయాలి



కిష్టంపేట వై జంక్షన్ వద్ద రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూరు, మే 21 (ఆంధ్రజ్యోతి) : కిష్టంపేట వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన టోల్‌గేట్‌ను తక్షణమే ఎత్తివేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగు నూరి వెంకటేశ్వర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం వై జంక్షన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రీన్ టాక్స్‌పేరుతో చెన్నూరు ప్రాంత ప్రజలను ఫారెస్టు అధికారులు దోపిడికి గురి చేస్తున్నారన్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో దట్టమైన అడవుల్లో సైతం ఈటాక్స్ వసూలు చేయడం లేదని, కుందేలు సైతం కానరాని చెన్నూరు ఫారెస్టులో టాక్స్ వసూలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కాళేశ్వ రంలో సరస్వతి పుష్కరాలు జరుగుతున్న సమయంలో భక్తుల నుంచి టోల్ వసూలు చేయడం శోచనీయమన్నారు. పుష్కరాలు ముగిసేంత వరకు టోల్ వసూలు చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బత్తుల సమ్మయ్య, రాపర్తి వెం కటేశ్వర్, బుర్ర రాజశేఖర్ గౌడ్, తుమ్మ శ్రీపాల్, పెద్దింటి పున్నంచంద్, జాడి తిరుపతి, కొండపాక చారి, వెంకటన ర్సయ్య, శ్రీనివాస్, శివకృష్ణ, బాబు, వెంకటేష్, రాజేష్, మాణిక్‌రావు పాల్గొన్నారు.

కార్యదర్శులపై పని భారం

● పంచాయతీలకు విడుదల కాని నిధులు
● సొంత డబ్బులతో నెట్టుకొస్తున్న వైనం 6

ఘనంగా హనుమాన్ జయంతి



పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న పండితులు

మందమర్రిటౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడులకు రామానుజ జీయర్‌స్వామి హాజరై స్వామి వారికి పూజలు చేశారు. 108 కళశాలతో పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు 108 కళశాలతో వాయుపుత్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంతం ఆధ్యాత్మికత శోభను సంతరించుకుంది. రామానుజ జీయర్‌స్వామి మాట్లాడుతూ హిందూ సనాతన సంప్రదాయాలను కాపాడుతూ దైవ భక్తిని పెంపొందించుకోవడం వల్ల అందరికిమేలు జరుగుతుందన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

చెన్నూరు, మే 21 (ఆంధ్రజ్యోతి) : కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 345 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. సన్నరకం వడ్లకు మద్దతు ధరతో రూ. 500 బోనస్ ఇస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల కోసం నీడ, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచామని, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు సమకూర్చామన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో చేపట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను మండల తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పనులను నాణ్యతతో చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



చెన్నూరులో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం

● తడిసిన ధాన్యం..ఆందోళనలో అన్నదాతలు



కిష్టంపేటలో ధాన్యంపై కప్పి ఉంచిన కవర్లపై చేరిన వర్షపు నీరు



జన్నారం : మండల కేంద్రంలోని శ్రీలంక నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి కాలనీలోని ఖాళీ ప్రదేశంలో పిడుగు పడింది. పిడుగు పాటుకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదు. కానీ ఆ పిడుగు పాటుకు దాదాపు పది సెకన్ల పాటు లైటు వెలుతురుగా అలాగే ఉంది. దానిని చూసి స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కొంతరు తమ సెల్‌ఫోన్లలో వీడియో తీసుకున్నారు.

చెన్నూరు, మే 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలో బుధవారం తెల్లవారుజామున ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. మండలంలోని కిష్టంపేట, లంబడిపల్లి, లింగంపల్లి, అక్కెపల్లి, అంగ్రాజ్‌పల్లి తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లోని రైతులు ధాన్యంపై కవర్లు కప్పారు. కొన్ని చోట్ల కవర్లపై నీరు చేరి ధాన్యం కొంత మేర తడిసిపోయింది. వర్షం నీరు చేరడంతో రైతులు నీటిని ఎత్తిపోశారు.

నస్పూర్ : వాయుగుండం ప్రభావం కారణంగా బుధవారం నస్పూర్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. నాలుగు గంటల ప్రాంతంలో మొదలైన వర్షం గంట పాటు భారీగా కురిసింది. ఉరుములు, పిడుగుల కారణంగా గంటలకు పైగా విద్యుత్ అంతరాయం కలిగింది.

దండేపల్లి: మండలంలోని బుధవారం సాయంత్రం కురిసిన అకాలవర్షంతో కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం కుప్పల వద్ద తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కుప్పల చుట్టూ వర్షపు నీరు నిలిచిపోవడంతో రైతులు నానాతంటాలు పడుతున్నారు.

● మండలంలోని బుధవారం సాయంత్రం ఏకదాటిగా కురిసిన వర్షానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాలోని సైడ్ డ్రైనేజీలు సరిగా లేక రోడ్డుపై మురికినీరుతో పాటు వర్షపు నీరు ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలలో వర్షం నీరు నిల్వ ఉండటంతో ఓ చెరువుల తలపించింది. భారీ వర్షంతో దండేపల్లికి చెందిన బూర్ల వెంకటేశ్వర్లు ఇంటి ప్రహరీ గోడ కులిపోయింది.

భీమారం : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన రైతులు, వరి పొలాల్లో కోత దశకు వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు.

బెల్లంపల్లి : పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో సాయంత్రం ఈదురుగాలులతో వర్షం పడింది. పట్టణంలోని ఆంధ్రబ్యాంక్‌కు వెళ్లే దారిలో, పలు రహదారులపై వరద నీరు చేరడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దాదాపు 3గంటల పాటు విద్యుత్ నిలిచిపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు.

హాజీపూర్ : మండలంలో సాయంత్రం అకాల వర్షంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో నాలీలు పొంగిపొర్లాయి. నమ్నూర్, గుడిపేట పునరావాస కాలనీల్లో నాళాలు చెత్త తో పుడుకపోవడంతో వర్షం నీరు చేరి రోడ్లపైకి వరదలు పారాయి.



దండేపల్లిలో ఆంధ్రకాలని వద్ద వర్షంతో తడిసిన తూకం వేసిన ధాన్యం బస్తాలు

ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి

జైపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని డీఆర్‌డీవో కిషన్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని శెట్‌పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ యన సందర్శించారు. అయన మాట్లాడుతూ భారీ వర్షాలు రాబోతున్న దృ ష్ట్యా రైతులు నష్టపోకుండా ఉండాలంటే ధాన్యాన్ని కాంటా వేసి మిల్లులకు త్వరగా తరలించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి లారీల్లో ధాన్యాన్ని పెద్దపల్లిలోని మిల్లులకు తరలించాలన్నారు. పెద్దపల్లిలో లారీలు త్వరగా అన్‌లోడ్ అవుతున్నాయని నిర్వహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రా ల వద్ద టార్పాలిన్‌లను అందుబాటులో ఉంచాలన్నారు.



శెట్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో కిషన్

వేతనాలు చెల్లించాలని ధర్నా



మందమర్రి జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సులభ్ కాంట్రాక్టు కార్మికులు

మందమర్రిటౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి) : సులభ్ కాంప్లెక్స్‌ల వద్ద పనిచే స్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సులభ్ కార్మికులు బుధవారం స్థానిక జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అంతకుముందు రాష్ట్రీయ రహదారి నుంచి జీఎం కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. యాజమాన్యం, కాంట్రాక్టర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ధర్నా చేశారు. ఐఎఫ్‌టీయూ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఎండీ జాఫర్ మాట్లాడుతూ రెండు నెలలుగా సులభ్ కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కుటుంబ పోషణకు అప్పులు చేస్తున్నారని తెలిపారు. వెంటనే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి,మందమర్రి, రామకృష్ణపూర్‌లలోని సింగరేణి సులభ్ కాంప్లెక్స్‌ల వద్ద పనిచేస్తూ దుర్వాసనతో రోగాల బారిన పడిన కార్మికులు అనేక మంది ఉన్నారని తెలిపారు. వారికి ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లిం చాల్సి ఉండగా చెల్లించకపోవడం సరైంది కాదన్నారు. వెంటనే వేతనాలను చెల్లించాలని లేకుంటే ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం పీఎం శ్యాం సుందర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మహేశ్వరి, కనకయ్య, భూమయ్య, రమేష్ అజయ్, యూసుఫ్, మల్లన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

28న ప్రత్యేక వ్యాధి నిరోధక టీకా

ఆసిఫాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈ నెల 28న ప్రత్యేక వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహించనున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సీతారాం అన్నారు. జిల్లాలో బుధవారం ప్రారంభమైన వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆసిఫాబాద్ మండల అడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంకుశాపూర్ ఉప కేంద్రం పరిధిలోని తేలిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని వ్యాధి నిరోధక నోడల్ అధికారి సంపత్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. టీకా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పారామెడికల్ అధికారి శ్యాంలాల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంఘటన స్థలం పరిశీలన

పెంచికలపేట, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎనిమిది రోజుల క్రితం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి పులి మృతి చెందిన స్థలాన్ని తెలంగాణ రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ పీసీసీఎఫ్ ఎలూసింగ్‌మేరు బుధవారం పరిశీలించారు. విచారణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌డీపీటీ శాంతారాం, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రివాల్, ఎఫ్ఆర్వో అనీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులపై పనిభారం


ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు (ఫైల్)

- పంచాయతీలకు విడుదల కాని నిధులు
- సొంత డబ్బులతో నెట్టుకొస్తున్న వైనం

కెరమెరి, మే 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాలభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న పంచా యతీ కార్యదర్శులు పనిభారంతో సతమతమవుతున్నారు. రోజువారీ విధులతో పాటు ప్రభుత్వం అదనంగా ఇస్తున్న పనులతో వారు ఒత్తిడికి గురవుతున్నారు. జిల్లాలో 15 మండలాల పరిధిలో 334 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయతీ నిర్వహణ 15 నెలలుగా కార్యదర్శులపై పడింది. గ్రామాల్లో పారిశుధ్య నిర్వాహణ, ట్రాక్టర్ మెంటనెన్స్, నీటి సరఫరా, చెత్త సేకరణ, వీధి దీపాల నిర్వహణ, చేతి పంపుల మరమ్మతులు, డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వాహణతో పాటు ఆయా పంచాయతీల్లోని ప్రజలు చెప్పే ఇతరాత్ర పనులు పంచాయ తీ కార్యదర్శులు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులు అందక కార్యదర్శులు అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఇటీవల వినతిపత్రాలు అందజేశారు.

రోజు వారీ పనులతో పాటు..

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం సహా రోజు వారీ పనులతో తీరిక లేకుండా పోతుందని కార్యదర్శులు వాపోతున్నారు. నిధుల కొరత కారణంగా వాటర్ ట్యాంకర్ నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, బోరు మోటర్ల మరమ్మతు, పైపులైన్ లీకేజీ, వీధి దీపాల నిర్వహణ, నూతన విద్యుత్ దీపాలు తీసుకు రావడం వంటి వాటికి కార్యదర్శులు సొంత డబ్బులు వెచ్చిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు చేయక పోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు గ్రామ పంచాయతీలకు పాలక వర్గం ఉంటేనే నిధులు అందచేస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ఉపాధి హామీ ద్వారా పనులు, నాటిన మొక్కల సంరక్షణ, పంచాయతీలకు సంబంధించిన పనులు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అనేక పనుల్లో నిమగ్నవుతున్న కార్యదర్శులు నిర్వహణకు సంబంధించి ఎలాంటి నిధులు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.

త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ నిధులు..

అంజద్‌పాషా, ఎంపీడీవో



త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు విడుదల అయ్యే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల లేక పోవడంతో ఆయా పంచాయతీల కార్యదర్శులే నిర్వహణ చూస్తున్నారు. త్వరలో ప్రభుత్వం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

నిధులు రావడం లేదు..

గణేష్, కార్యదర్శి, కెరమెరి



ప్రభుత్వం నుంచి నిర్వహణ కోసం నిధులు విడుదల కావడం లేదు. జనరల్ ఫండ్ డబ్బులు సైతం ఫ్రీజింగ్ చేశారు. జనరల్ ఫండ్ గ్రాంటు సైతం విడుదల చేయడం లేదు. జనరల్ ఫండ్ పంచాయతీ నిధులు, పంచాయతీ అభివృద్ధికి కేటాయించక పోవడంతో భారమంతా కార్యదర్శులపైనే పడుతుంది. గత ఆరు నెలలుగా సుమారు రూ.80 వేలు నిర్వహణకు ఖర్చు చేశాం. వెంటనే నిధులు విడుదల చేయాలి.

అక్రమంగా మట్టి రవాణా

- ప్రాణహిత కాలువ నుంచి తరలింపు
- బీటీ రోడ్డు నిర్మాణానికి వినియోగం


తవ్వకాలు చేపట్టిన ప్రాణహిత కాలువ

పెంచికలపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): మట్టి అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇంతకు ముందు ప్రభుత్వ, ప్రైవేటు చెరువు శిఖ భూముల్లో తవ్వకాలు చేపడుతుండేవారు. కానీ ఇప్పుడు యథేచ్ఛగా ప్రాజెక్టు కాలువ మట్టిని కూడా తోడేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు స్వరాష్ట్ర పాలనలో ఆదరణ కరువై నిర్మాణం మధ్యంతరంగా నిలిచి పోయింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణంపై ఆశలు రేకెత్తాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, ప్రజలు ప్రాజెక్టు పునఃప్రారంభం గురించి చర్చిస్తుంటే ఇక్కడ ఓ గుత్తేదారు మాత్రం తన స్వలాభం కోసం ప్రాణహిత ప్రాజెక్టు కాలువ మట్టిని తాను నిర్మిస్తున్న బీటీ రోడ్డు కోసం అక్రమంగా తోడేస్తున్నాడని గ్రామస్థులు చెబుతున్నారు.

లోడ్‌పల్లి, కొండపల్లి గ్రామాల మధ్య

మండలంలోని లోడ్‌పల్లి, కొండపల్లి గ్రామాల మధ్య సుమారు నాలుగు కిలో మీటర్ల మేరకు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు కోసం అక్రమంగా ప్రాణహిత కాలువ మట్టిని వినియోగించుకుంటున్నారు. ఎక్స్‌కావేటర్ పెట్టి ట్రాక్టర్లలో మట్టి కుప్పలు తరలించారని గ్రామస్థులు చెబుతున్నారు. అయితే స్థానిక ప్రజలు ఇంటి అవసరాల కోసం కొంత మట్టిని వినియోగించిన చర్యలు తీసుకునే అధికారులు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారో అంతు చిక్కని ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా మైనింగ్, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వ యంతో మట్టి అక్రమ రవాణా నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు. కాగా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు ఈ రోడ్డు బురద మయంగా మారింది. ఇటీవల లోడ్‌పల్లి, కొండపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. బురదలో ద్విచక్ర వాహనాలు సైతం వీళ్ల లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చిన్నపాటి వర్షాలకు కూడా రోడ్డు బురదమైన మారడంతో ప్రజల ఇబ్బందులు పడుతు న్నారు. త్వరిగతిన నిర్మించి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయమై తహసీల్దార్ వెంకటేశ్వరరావును వివరణ కోరగా రోడ్డు నిర్మాణం కోసం మట్టిని వినియో గించడానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెప్పారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నా రన్న సమాచారం మాకు అందిందని తెలిపారు.. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. విచ్చలవిడిగా తవ్వకాలు చేపడితే క్రిమినల్ కేసులు పెడుతామని ఆయన వివరించారు.


రోడ్డుపై పోసిన మట్టి

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పంచాయతీరాజ్, రోడ్ల భవనాలు, మిషన్ భగరీథ, గృహ నిర్మాణ, గిరిజన సంక్షేమ శాఖల ఇంజనీరింగ్ అధికారులతో ప్రభుత్వ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం చేపట్టిన పనులలో పూర్తి అయిన వాటికి నిధుల విడుదల కోసం సంబంధిత ఇంజనీర్లు ఎంబీలు సమర్పించాలని, పాఠశా లలో మౌలిక వసతులు తాగునీరు, భవన మరమ్మ తులు, ప్రహరీ గోడల నిర్మాణం, మూత్రశాలలు, వంట శాలల నిర్మాణం, పెయింటింగ్ పనులను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని తెలిపారు. స్థానిక సంస్థలు, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గల ప్రతి పాఠశాలకు తాగునీరు అందించాని చెప్పారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద పూర్తి చేసిన పాఠశాల భవనాల పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులతో పాటు విద్యుత్ సౌకర్యం, తాగునీరు, మూత్రశాలల నిర్మాణాలు చేపట్టాలని, పనులను పూర్తి చేసి వాటికి నివే దికలు సమర్పించాలని తెలిపారు. రూర్బన్ పథకంలో భాగంగా సెంట్రల్ లైబ్రేరీ మిగులు పనులు, అంగన్ వాడీ భవనాల పనులు, గ్రీనరీ, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, హౌసింగ్ డీఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అందజేసిన డీఎస్పీ

కాగజ్‌నగర్ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను డీఎస్పీ రామానుజం బుధవారం బాధితుడికి అందజేశారు. పట్టణంలోని ఇర్ఫాన్ నగర్‌కు చెందిన తల్హబీన్ ఖాలిద్ తన సెల్ ఫోన్‌ను గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకు న్నాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా టౌన్ పోలీసులు సెల్ ఫోన్ ఆచూకీ కనుగొన్నారు. ఈ మేరకు కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, టౌన్ సీఐ ప్రేమ్‌కుమార్ తల్హబీన్ ఖాలిద్‌కు అందజేశారు.

14న జాతీయ లోక్ అదాలత్

ఆసిఫాబాద్, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్ జూన్ 14న నర్వహించ నున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ తెలిపారు. స్థానికంగా బుధవారం ఆయన మాట్లాడారు. అన్ని రకాల సివిల్, క్రిమినల్ కేసులు, ఎక్సైజ్, ఫ్యామిలీ సమస్యలు, ఇతర సంబంధిత కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు


మాట్లాడుతున్న కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం

కాగజ్‌నగర్ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం అన్నారు. పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫెర్టిలైజర్, విత్తనాలు షాపుల యజమానులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్లైసిల్ గడ్డి మందుతో భూసారం తగ్గిపోతోందని చెప్పారు. నకిలీ విత్తనాలు పెట్టడం వ్లవ పంట దిగుబడి రాకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుం దన్నారు. నకిలీ పత్తి విత్తనాలు, గ్లైసిల్ గడ్డిమందు విక్రయిస్తూ పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేసేందుకు కూడా అవకాశం ఉందన్నారు. నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో సీఐ ప్రేమ్ కుమార్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.



'సమ్మె వాయిదా కార్మిక సంఘాల వైఫల్యం'

శ్రీరాంపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్త సమ్మె అంటూ విస్తృత ప్రచారం చేసిన కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వం ఎదుట మోకరిల్లి వాయిదా వేయడం వారి వైఫల్యమేనని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సమ్ము రాజయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా విభజించిన అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం దారుణమైన విషయమని పేర్కొన్నారు. దీనిన్న వ్యతిరేకిస్తూ నిర్ణయించిన సమ్మెకు అన్నిరంగాలకు చెందిన సుమారు 50 వేల మంది సిద్ధంగా కాగా, చవకబారు యూనియన్లు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని పేర్కొన్నారు. అలాంటి యూనియన్లను కార్మికవర్గం నమ్మవద్దని సూచించారు.

లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలి


నియామకపత్రం అందిజేస్తున్న జీఎం శ్రీనివాస్, పాల్గొన్న అధికారులు

శ్రీరాంపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణి అందించే కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన యువత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన 18 మంది యువతీ యువకులకు కారుణ్య నియామక పత్రాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ, సింగరేణి సంస్థ దేశంలోనే పేరెన్నికగన్న కంపెనీ అన్నారు. ఇందులో ఉద్యోగాలు లభించడం అదృష్టంగా భావించాలన్నారు. నూతనంగా ఉద్యోగాలు పొందిన వారు సులభమైన పనుల కోసం చూడకుండా క్రమశిక్షణతో మసలుకొని ఉన్నత స్థానాల్లోకి వెళ్లాలన్నారు. ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా పనిచే యాలని సూచించారు. ఏరియాలో ఇప్పటి వరకు 3,821 మందికి కారుణ్య నియమాకాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఇందారం ఓసీపీ పీవో ఏవీ రెడ్డి, డీజీఎం (పర్సనల్) అరవిందరావు, సీనియర్ పీవో కాంతారావు, జీఎం చర్చల కమిటీ సభ్యుడు రామచందర్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్‌కు సన్మానం

మందమర్రిటౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ ఎం) సత్యనారాయణరావును బుధవారం మందమర్రి జీఎం దేవేందర్, అధికారులు సన్మానించారు. మందమర్రి ఏరియా స్థితి గతులను డైరెక్టర్ జీఎంను అడిగి తెలుసుకున్నారు.

నూతన బదిలీ సర్క్యులర్‌ను రద్దు చేయాలి

మందమర్రిటౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికులకు సంబంధించి యాజమాన్యం ప్రవేశపెట్టిన బదిలీ సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ కేకే 5 గని ఇన్‌చార్జీ గని మేనేజర్ రమేష్‌కు ఐఎన్‌టీయూసీ నాయకులు వినతి పత్రం అందించారు. చీఫ్‌ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్ మాట్లాడుతూ ఈ సర్క్యులర్ కార్మికుల మనోభావాలనుదెబ్బతీసే విధంగా ఉందన్నారు. ఈ సర్క్యులర్‌ను రద్దు చేయకపోతే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. తమ ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆందోళనలు చేస్తూ అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు. నాయకులు సదయ్య, కల్పన, స్వామి, రాజేందర్, సంపత్, రమేష్, భూమయ్య, రాజ్‌కుమార్, వంశీ, నవీన్, కబీర్ పాల్గొన్నారు.

సోలార్ పనులు పూర్తి చేయాలి

మందమర్రిటౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలో సోలార్ ప్లాంట్ల పనుపై దృష్టి సారించి వేగంగా పూర్తి చేయాలని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్‌ఎం సత్యనారాయణరావు, ఈఅండ్‌ఎం సోలార్ ఎనర్జీ జీఎం జానకిరాంలు తెలిపారు. బుధవారం స్థానిక జీఎం కాన్ఫరెన్స్‌లో సోలార్ ప్లాంట్ల పనుల పురోగతిపై సమీక్షించారు. కార్యక్రమంలో అధికారులు విజయ్ ప్రసాద్, వెంకటరమణ, శ్యాంసుందర్, రాంబాబు, రాజన్న, ప్రసాద్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, మే 21 (ఆంధ్రజ్యోతి): బొగ్గు రంగంలో పనిచేసి రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియ కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బీకే శ్రీవాస్తవ, వీకేసింగ్ రాథోడ్ కోరారు. ఈ మేరకు వారు న్యూఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా కాలం క్రితం రిటైర్ అయిన వారికి సరైన పింఛన్ రాకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. మంత్రి స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆల్ ఇండియా పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కన్వీనర్లు రామచందర్ రావు, అళవందార్ వేణుమాధవ్ తెలిపారు.

సింగరేణి కార్మికుల ఆకాంక్షలను నేరవేరుస్తాం


మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్

మందమర్రిటౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికుల ఆకాంక్షలను తప్పకుండా నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ తెలిపారు. బుధవారం మందమర్రిలో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించకపోవడం దారుణమన్నారు. సొంతింటి కళను అమలు చేసేందుకు యాజమాన్యంపై ఒత్తిడి చేస్తు న్నామన్నారు. ఇన్‌కంటాక్స్ ప్రభు త్వమే చెల్లించాలని కోరామని తెలిపారు. ఇటీవల యాజమాన్యం ప్రవేశపెట్టిన ఉద్యోగుల బదిలీల సర్క్యులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.దీనికి వ్యతిరేకంగా అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్నామని, త్వరలోనే సీఎంను కలిసి విన్నవిస్తామన్నారు. కార్మికుల డిమాండ్లను అమలు చేస్తే సింగరేణి ప్రాంతంలో కాంగ్రెస్‌కే పట్టం కడతారని సీఎంకు చెప్పనున్నామని తెలిపారు. ప్రధానంగా నూతన గనుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. కార్మికుల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, రాంశెట్టి నరేందర్, సూర్యనారాయణ, నరేస్, వెంకటస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు

తహసినోద్దిన్ ఎస్సై, దండేపల్లి



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : మైనర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులు రోడ్లపై ఇష్టానుసారంగా చేస్తున్న డ్రైవింగ్‌ను ఎలా నివారిస్తున్నారు.?

ఎస్సై: పిల్లలకు వారి తల్లిదండ్రులు ఎవరు వాహనలు ఇవ్వవద్దని గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఎవరైన పోలీసుల తనిఖీలో పట్టుబడగానే అబ్జర్వేషన్ హోమ్‌కు తరలించి వాహనాన్ని సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు చేసి కౌన్సెలింగ్ ఇస్తున్నాం. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు వాహనం ఇచ్చిన వారికి సైతం జరిమానా విధిస్తూ వారిని హెచ్చరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయి.?

ఎస్సై : మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ ఈవిషయంలో రాజీ లేకుండా నిరంతరం కృషి చేస్తున్నాం. రౌడిషీట్లకు ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ ఇస్తూ వారిపై నిఘా పెంచుతున్నాం, ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి పెట్రోలింగ్ నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: సైబర్ నేరగాళ్ల చేతిలో ప్రజలు మోసపోతున్నారు. వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

ఎస్సై : సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా ఉండేందుకు ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి సైబర్ మోసాలపై ప్రజలకు వివరిస్తున్నాం, గుర్తు తెలియని ఫోన్ నంబర్లు ఫోన్ చేస్తే స్పందించవద్దని చెప్పాం. ఎవరైనా మోసపోతే 1930 ట్రోల్ ఫీం నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : గంజాయి నివారణకు మీరు తీసుకుంటున్న చర్యలు ఏవి..?

ఎస్సై : గంజాయిపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి, అనుమాన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందితో తనిఖీలు చేస్తున్నాం. మత్తు పధార్థాలతో కలిగే అనర్థాలను తామ పోలీసు కళాబృందంచే గ్రామాలల్లో యువతకు అవగాహన కల్పిస్తున్నాం, విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నాం.

-దండేపల్లి, (ఆంధ్రజ్యోతి)

పంటమార్పిడితోనే ఆశించిన దిగుబడులు

నెన్నెల, మే 21 (ఆంధ్రజ్యోతి) :రైతులు పంట మార్పిడి చేస్తేనే ఆశించిన దిగుబడులు సాధించవచ్చని భీమిని ఏడీఏ సురేఖ అన్నారు. మండలంలోని గొళ్లపల్లి బుధవారం పంటమార్పిడి, నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఏళ్ల తరబడి ఒకే పంట సాగు చేస్తే ఆశించిన దిగుబడులు రావన్నారు. వరి, పత్తి పంటలే కాకుండా ఇతర పంటలు కూడా సాగు చేయాలని సూచించారు. సాగు లాభసాటిగా మారేందుకు ఆధునిక పద్ధతులు పాటించాలన్నారు. అధిక రసాయణ ఎరువుల వాడకం తగ్గించి వృధా ఖర్చులు అరికట్టాలన్నారు. నకిలీ పత్తి విత్తనాలు వాడకూడదని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన, ఏఈవో షైనీ ఉన్నారు.

మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను పునరుద్ధరించాలి

బెల్లంపల్లి, మే21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 28వార్డులో మిషన్ భగీరథ పనులను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు నాయకులు ఎంసీపీఐయు నాయకులు వినతి పత్రం అందజేశారు. పైప్ లైన్ కోసం వార్డుల్లో ఇండ్ల ముందు తవ్వి పూడ్చకుండా వదిలేశారని పేర్కొన్నారు. దీంతో వృద్ధులు, చిన్నపిల్లలు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారులు మిషన్‌భగీరథ పనులు పనరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసులేటి వెంకటేశ్, రమేశ్‌లు పాల్గొన్నారు.

రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి

నెన్నెల, మే 21 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు తమ వివరాలను తప్పకుండా నమోదు చేసుకోవాలని ఏఈవో రామ్ చందర్ కోరారు. బుధవారం మన్నెగూడంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పించారు. నూతన ఐడీ కార్డుతో పీఎం కిసాన్ లాంటి కేంద్ర రైతు సంక్షేమ పథకాలకు లింక్ చేస్తారని చెప్పారు. ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకంతో ఏఈవోను సంప్రదించాలని కోరారు. వివరాల నమోదు అనంతరం ఆధార్‌కార్డుకుకు లింక్ ఉన్న ఫోన్‌కు ఓటీపీ వస్తుందని, రైతులు తమ ఫోన్‌ను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

డీఆర్‌వో సస్పెన్షన్

జన్నారం, మే21 (ఆంధ్రజ్యోతి): కవ్వాల్ టైగర్‌జోన్‌లోని జన్నారం అటవి డిజన్‌లో డిప్యూటి రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న తిరుపతిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ విషయమై ఎఫ్ఆర్‌వో సుష్మరావును వివరణ కోరగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో సస్పెన్షన్‌కు గురైనట్లు తెలిపారు.


పార్కింగ్ స్థలంలో వాహనాలు


పుష్కరస్నానం ఆచరిస్తున్న ప్రజలు

త్రిలింగ క్షేత్రం..
పుష్కర శోభితం

- ఏడోరోజు లక్ష మందికిపైగా పుణ్యస్నానాలు
- అకాలవర్షంతో భక్తులకు ఇబ్బందులు


గోదావరికి తరలి వస్తున్న ప్రజలు

కాళేశ్వరం, మే 21 (ఆంధ్రజ్యోతి): త్రిలింగ క్షేత్రం.. కాళేశ్వరం పుష్కర శోభితమై వెలుగులీనుతోంది. వేలాదిగా తరలొ స్తున్న భక్తజనంతో త్రివేణి సంగమం సందడిగా మారింది. సరస్వతి పుష్కరాల్లో ఏడో రోజైన బుధవారం లక్ష మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలతోపాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన భక్తులు వేలాది వాహనాల్లో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు త్రివేణి సంగమంలో సరస్వతీ మాతకు చీర, సారె, పూలు, పండ్లు, దీపాలు సమర్పించారు. పలువురు భక్తులు తమ పితృదేవతలకు పిండప్రదానాలు చేసి తర్పణాలు వదిలారు. అనంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తాత్కాలిక బస్టాం డ్‌లో భక్తుల సంఖ్య రద్దీగా ఉండడంతో అధికార యంత్రంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్‌కు వెళ్లేందుకు అధిక సంఖ్యలో ఉచిత బస్‌లను అందుబాటులో ఉంచారు. అదనపు పోలీసు బలగాలను రంగంలోకి దించి అన్నారం క్రాస్ రోడ్డు నుంచి పుష్కర ఘాట్, తాత్కాలిక బస్టాండు వరకు ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరించారు. అకాల వర్షంతో రోడ్లన్నీ బురదమయమై భక్తులు ఇబ్బందు లు ఎదుర్కొన్నారు.

● పుణ్యస్నానాలు ఆచరించిన ప్రముఖులు

సరస్వతి పుష్కరాల్లో బుధవారం బెల్లంపల్లి శాసనసభ్యుడు, మాజీ మంత్రి గడ్డం వినోద్ కుమార్, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు, ఎస్పీ కిరణ్‌ఖరే అంతర్వాహినిలో పుణ్య స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.




గోదావరి వద్ద పూజలు


గోదావరికి ఎడ్ల బండ్లలో వస్తున్న భక్తులు


పుణ్యస్నానాలాచరిస్తున్న యువతులు

ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్

కోటపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మండలంలోని పారుపెల్లి, దేవులవాడ, లక్ష్మీపూర్, అన్నారం, సర్వాయిపేట, కోటపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 345 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల నుంచి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. సన్నరకం వడ్లు విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్‌లను సమకూర్చామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైసుమిల్లులకు తరలిస్తున్నామని, జిల్లాలో నిర్ధేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసివేశామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిష్టర్‌లు పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని సిబ్బందికి సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, సమయ పాలన పాటించాలన్నారు. దేవులవాడలో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని ఇందుకు పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాఘవేంద్రరావు, డిప్యూటి తహసీల్దార్ నవీన్, ఏవో సాయికృష్ణ, ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.




పారుపెల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్...
భీమారంలో భూ సమస్యల దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్

భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

భీమారం : నూతన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం భీమారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తహసీల్దార్ సదానందం, ప్రత్యేక తహసీల్దార్ వనజారెడ్డిలతో కలిసి భూ సమస్యల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులు నిర్వహించి అర్జీదారుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన చట్టంలో రికార్డుల్లో తప్పుల సవరణ అవకాశం కల్పించారని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు సర్వే చేసి మ్యాప్ తయారు చేస్తామన్నారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాచూడాలన్నారు. కలెక్టర్ వెంట అధికారులు, సిబ్బంది ఉన్నారు.

గిరిజన భూములకు సాగు కళ..

(5వ పేజీ తరువాయి)

ఏర్పాటు చేస్తారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడంతోపాటు 5హెచ్‌పీ మోటారు బిగిస్తారు. ప్రతీ ఐదెకరాలు సాగు చేసేందుకు కనీసం రూ. 4 లక్షల మేర ఖర్చవుతుండగా, ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. అలా అర్హత గలిగిన గిరిజనుల భూములకు సాగు నీటి సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తుంది.

దరఖాస్తులు ఇలా...

గిరి వికాసం పథకం కోసం జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 16 మండలాలకు సంబంధించి మొత్తం 155 గ్రూపుల నుంచి 479 దరఖాస్తులు వచ్చాయి. స్వీకరించిన దరఖాస్తుల్లో బోర్‌వెల్ వాడకానికి సంబంధించి 72 యూనిట్లు మంజూరుకాగా, బోర్ డ్రిల్లింగ్ కోసం 68 మంజూర య్యాయి. వీటిలో ఇప్పటి వరకు 46 యూనిట్లకు సంబంధించి విద్యుత్ పనులు పూర్తికాగా, 12 మోటార్లను బిగించారు. ఆయా పనులకు సంబంధించి రూ. 3.34 లక్షల బడ్జెట్ కేటాయించగా, ఇప్పటి వరకు రూ. 3.09 కోట్లు ఖర్చు చేశారు.

సాగులోకి పేదల భూములు..



జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి కిషన్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గిరి వికాసం పథకాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి. పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రగతి సాధించాలి. జిల్లాలోని తూటి, కొలాం గిరిజనులతో పాటు ఏజెన్సీ గ్రామాలకు చెందిన గిరిజన రైతులు పథకానికి అర్హులు. వర్షాధార పంటలపై ఆధారపడి భూములు సాగు చేసే రైతులు పథకానికి దరఖాస్తు చేసుకుంటే బోరుబావి నిర్మాణంతోపాటు మోటారు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ కనెక్షన్ పూర్తి ఉచితంగా ఏర్పాటు చేస్తాము.

సరస్వతి పుష్కరాల్లో ఎమ్మెల్యే పూజలు


కాళేశ్వరం గోదావరిలో పుష్కర స్నానం చేస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి పుష్కరాల్లో బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. పుణ్యస్నానాలు ఆచరించి దేవి మహా సరస్వతికి పూజలు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయం



బెల్లంపల్లిలో రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వినోద్, నాయకులు

బెల్లంపల్లి, మే21 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానిగా దేశానికి రాజీవ్‌గాంధీ పలు సేవలు చేశాడని పేర్కొన్నారు. నేటితరం నాయకులు రాజీవ్‌గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, నాయకులు నాతరి స్వామి పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను బుధవారం లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధి స్థానిక విశ్రాంత భవనం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు ఎండి ఆరీఫ్‌లు మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మారువలేదనివన్నారు. గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసిన మహోన్నత వ్యక్తిన్నారు. దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటస్వామిగౌడ్, మాజీ ఎంపీటీసీ మడిపల్లి స్వామి, నవాబ్, గుత్తికొండ శ్రీధర్. సూరం చంద్రమౌళి, రవీందర్, అమీర్, రఫిక్, అబ్బుబై, శాంతకుమార్, ధర్మయ్య, శ్రీకర్, రాజమౌళి, నయిమ్, హాజీ పాల్గొన్నారు.

దండేపల్లి: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం దండేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేదన్నారు. గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేసి నమహోన్నత వ్యక్తిన్నారు, దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రిరూరల్, మే 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో దత్తుమూర్తి సూచించారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభ్తువ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. శిక్షణలో రీసోర్స్ పర్సన్‌లు చెప్పే అంశాలపై అవగాహన ఏర్పర్చుకుని విద్యాబోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్‌లు వెంకటస్వామి, శ్రీనివాస్, తిరుపతి, రవి, ప్రసన్నకుమార్, రమేష్, గోపి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత


ఆర్థిక సాయం అందిస్తున్న తాపీ సంఘం నాయకులు

బెల్లంపల్లి, మే21 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన తపీ మేస్త్రీ తిరుపతి కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతుండడంతో బుధవారం తాపీ సంఘం నాయకులు రూ. 30వేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో ఉన్న కార్మికులకు రిటైర్మెంట్ స్కీం కింద ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు శ్యాం కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి క్రిష్ణ, కుమార్, శ్రీను, చంద్రయ్య పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తుల అరెస్టు

రామకృష్ణాపూర్, మే 21(ఆంధ్రజ్యోతి): పోలీసుస్టేషన్ పరిధిలోని అమరావాది శివారు ప్రాంతంలో బుధవారం అదనపు ఎస్ఐ లలిత ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా 150 గ్రాముల గంజాయితో ముగ్గురు పట్టుబడినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మంచిర్యాలకు చెందిన ఐటీఐ విద్యార్థి సాయితేజ, మందమర్రికి చెందిన తాళ్ల అఖిల్, గొల్ల శివ మంచిర్యాల నుంచి గంజాయి కొనుగోలు చేసి అమ్మి డబ్బు సంపాదించుకుందామనుకున్నారు. అమరావాది మీదుగా తీసుకెళ్తున్న క్రమంలో తనిఖీల్లో పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నామన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ మత్తుపదార్థాల మాయలో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవదన్నారు. తల్లిదండ్రులు దృష్టి సారించి చెడు అలవాట్లకు లోను కాకుండా చూడాలన్నారు. అదనపు ఎస్ఐ లలిత, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, నవీన్, బాలక్రిష్ణలను అభినందించారు.

అడుగంటుతున్న ఎల్లంపల్లి

ప్రస్తుత నీటి నిలువ 7 టీఎంసీలే

హాజీపూర్, మే 21(ఆంధ్రజ్యోతి): హాజీపూర్ మండలంలోని గుడిపేట వద్ద గల ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగు స్థాయికి చేరింది. ప్రాజెక్టు పూర్తి నీటి నిలువ సామర్థ్యం 20టీఎంసీలకు ప్రస్తుతం 7 టీఎంసీలు ఉంది. ఇందులో నుంచి రోజువారీగా హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లైకి 331 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతుంది. ప్రాజెక్టులో నీటి నిలువ 3 టీఎంసీలకు చేరితే డెడ్ స్టోరేజీకి చేరినట్లు అధికారులు చెబుతున్నారు.



- పంచాయతీ ఎన్నికలపై అయోమయం
- బీసీ రిజర్వేషన్ల పెంపుతో స్థానిక ఎన్నికలు ఆలస్యం
- కొనసాగుతున్న ప్రత్యేకాధికారుల పాలన



ఆశావహులకు నిరాశ

ఆసిఫాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక పోరు ఇప్పట్లో నిర్వహించే అవకాశం కనిపించక పోవడంతో ఆశావహులు నిరాశ చెందుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సర్వం సన్నద్ధమైనా సామాజికవర్గాల రిజర్వేషన్లు బ్రేకులు వేస్తున్నాయి. ప్రధానంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే సంకేతాలు కనిపించ డం లేదు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎన్నికల నిర్వహిస్తామని ఊరిస్తూ వాయిదాలు వేస్తోంది. స్థానిక ఎన్నికలు ఆలస్యం అయ్యే అవకాశం ఉండడంతో ఆశావహులు మరికొంత కాలం ఎదుర ుచూడక తప్పని పరిస్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం జనగణనతోపాటు కులగణన కూడా చేపట్టే అవకాశాలు ఉండడంతో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో లేనట్లే అని అభిప్రాయంతో ఆశావాహులు నిరాశ చేందుతున్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పేంచేందుకు సవరణ కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించారు. సవరణ కావాలంటే పార్లమెంటులో బిల్లు పాస్ చేయాల్సి ఉం టుంది. కేంద్రం ఈ ప్రక్రియ ఇంకా మొదలు పెట్టకపోయినా రాష్ట్ర ప్రభుత్వం జూలైలో ఎన్నికలు అంటూ ఆశలు కల్పిస్తోంది. దీంతో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న ఆశావాహులు అయోమయంలో పడ్డారు.

మండలం	పంచాయతీలు	వార్డులు	మొత్తం ఓటర్లు
ఆసిఫాబాద్	27	236	29,741
రెబ్బెన	24	214	28,331
తిర్యాణి	29	222	17,864
వాంకిడి	2	236	28,240
కాగజ్‌నగర్	28	266	44,109
కౌటాల	2	182	26,896
సిర్పూర్(టి)	16	144	21,857
బెజ్జూరు	22	188	23,488
చింతలమానేపలి	19	176	23,700
దహెగాం	24	200	21,750
పెంచికల్‌పేట	12	102	12,275
జైనూరు	26	222	24,014
కెరమెరి	31	250	23,650
లింగాపూర్	14	112	10,377
సిర్పూర్(యు)	15	124	12,076
మొత్తం	335	2,874	3,48,368

● 17 నెలల క్రితం..

సర్పంచులు, వార్డు సభ్యుల పదవీ కాలం 2024 జనవరి నెలతో పూర్తయింది. అప్పటి నుంచి ప్రత్యేకాధి కారుల పాలన కొనసాగుతోంది. పంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావల్సిన నిధులు రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోంది. పదవీ కాలం ముగిసినా ఎన్నికలపై ఇప్పటికి గందరగోళ పరిస్థితి వీడడం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో మరో ఆరు నెలల పాటు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

జిల్లాలో 123 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా వారి పదవీ కాలం గత యేడాది జూలై 3వ తేదితో ముగిసింది. జిల్లాలో 15 మంది జడ్పీటీసీ సభ్యులు ఉన్నారు. వారి పదవీ కాలం కూడా ఒక్క రోజు తేడాతో అంటే జూలై 4వ తేదీతో ముగిసింది. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ బాధ్యతలను సైతం ప్రభుత్వం ప్రత్యేకాధి కారులకు అప్పగిం చింది. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడంతో జిల్లాలోని 335 పంచాయతీలలో ఆశావాహులు అన్నీ సిద్ధం చేసుకున్నారు. ఎంపీటీసీ, జడ్పీ టీసీ సభ్యుల స్థానాలకు సైతం ఎన్నికలను నిర్వహిస్తామని చెప్ప డంతో 15 మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహిం చడానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు దాదాపుగా పూర్తి చేసింది.

● రిజర్వేషన్లు తేలే వరకు..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే సంకేతాలు కనిపించ డం లేదు. దీంతో ఆశావాహుల్లో అయోమయం నెలకొంది. స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావహులకు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. ఒక వేళ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే రిజర్వేషన్లు తమకు అనుకూలిస్తా యో లేదో అని పలువురు ఆశావహుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే ఆయా పార్టీల నాయకులు బరిలో నిలి చేందుకు మండల, నియోజకవర్గ, జిల్లా నేతలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏ రిజర్వేషన్ అయితే ఎవరు పోటీ చేయాలనే విషయమై గ్రామాల్లో ఇప్పటికే నేతలు చర్చించుకుంటున్నారు.

● నోటిఫికేషన్ రావడమే తరువాయి..

ప్రభుత్వం చెప్పినట్లుగా జూలైలో ఎన్నికలు నిర్వహించేదుకు ఒకవేళ నోటిఫి కేషన్ విడుదల చేస్తే అందుకు జిల్లా అధి కార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉంది. జిల్లాలో 335 గ్రామపంచాయతీలలో 2,847 వార్డులను గుర్తించి ఓటరు జాబితాను సిద్ధం చేశారు. 335 గ్రామ పంచాయతీల్లో 3,48,368 ఓటర్లు ఉన్నారు. ఇందులో 1,74,297 మంది పురుషులు, 1,74,055 మం ది మహిళలు, 16 మంది ఇతరులు ఉన్నట్లు లెక్క తేల్చారు. కాగా జిల్లాలో కొత్తగా నాలుగు ఎంపీటీసీ స్థానాలు పెరిగాయి. గతంలో జిల్లాలో 123 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కొత్తగా నాలుగు స్థా నాలు పెరుగడంతో ప్రస్తుతం జిల్లాలో 127 ఎంపీటీసీ, 15 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి



రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్, మే 21(ఆంధ్రజ్యోతి): దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరిం చుకుని బుధవారం ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాజీవ్‌గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ నాయకులు పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నాయకులు బాలేష్‌గౌడ్, మునీర్, సలీం, వసంత్‌రావు, రఫీక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, అనీల్, ప్రశాంత్, గణేష్, పాండు, పత్రు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల పరిశీలన

దహెగాం, మే 21 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ తరగతులను ఎంపీడీవో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ తరగతునలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ఆయన వెంట కోర్సు డైరెక్టర్ శ్రీని వాస్, ఆర్పీలు శ్రీనివాస్, విశాలాక్షి, శివకుమార్, సంతోష్, వినోద్‌కుమార్, కొమురయ్య, మహేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి పుష్కరాల్లో ఎస్పీ పూజలు



పూజలు చేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

ఆసిఫాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో కొనసాగుతున్న సరస్వతి నది పుష్కరాల్లో బుధవార్లం ఎస్పీ డీవీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే శాలువాతో సన్మానించి సరస్వతి మాత ఫొటో బహూకరించారు.

బ్యాంకర్లు రుణ ప్రణాళిక లక్ష్యాలు సాధించాలి



వార్షిక ప్రణాళిక కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): బ్యాంకర్లు తమకు నిర్దేశించిన వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మంది రంలో బుధవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధి కారి దత్తారావు, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ రాజేశ్వర్‌జ్యోషి, నాబార్డు మేనేజర్ వీరభద్రుడుతో కలిసి బ్యాంకర్లు, అధికారులతో నిర్వహించిన ఐదో వార్షిక జిల్లా స్థాయి సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. కలెక్టర్‌లు మాట్లాడుతూ బ్యాంకర్లు తమకు నిర్దేశించిన ప్రకారం వార్షిక రుణ లక్ష్యాలను సాధించాలని అన్నారు. వెనకబడిన జిల్లాలో భాగంగా ఆర్థిక అక్షరాస్యతను ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఈ సంద ర్భంగా వార్షిక ప్రణాళిక కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో బ్యాంకు మేనేజర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సజీవన్, బీసీ సంక్షేమాధికారి నదీం, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, పీఎంలు, డీపీఎంలు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చాలని సీపీఎం నాయకుల నిరసన



నిరసన తెలియజేస్తున్న సీపీఎం నాయకులు

ఆసిఫాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి వేయాలని బుధవారం సీపీఎం నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడే దినకర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వరకు రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. రడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో కార్తీక్, తిరుపతి, నిఖిల్, శ్రావణి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులు..వర్షం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- లేచిపోయిన ఇళ్లపై కప్పులు
- నిలిచిన విద్యుత్ సరఫరా

కాగజ్‌నగర్ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు చోట్లు బుధవారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. కాగజ్‌నగర్‌లో బుధవారం సాయంత్రం ఒక్క సారిగా భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సర్‌సి ల్క్ కాలనీ, మార్కెట్ ఏరియా, బాలాజీనగర్, సంజీవయ్య కాలనీ, ఎస్పీఎం మిల్లు కాలనీ లతో పాటు ఆయా కాలనీల్లో వరదనీరు ప్రవాహం ఇబ్బందులకు గురి చేసింది. వాహన దారులు, పాదచారులకు, వ్యాపారులు అకాల వర్షంతో ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షం కురువడంతో పట్టణంతో పాటు, మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంతో ప్రజలు అవస్థలు పడ్డారు. పలు చోట్ల కళ్లాలలోని ధాన్యం తడిసిపో యింది. పలు చోట్ల రైతులు ధాన్యం తడిసి పోకుండా కవర్లు కప్పుకున్నారు. కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ 12వ నంబరు బెంగాలీ క్యాంపులో పిడుగుపాటుకు ఎద్దు మృత్యువాత పడింది.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): చింతలమానపల్లి మండల వ్యాప్తంగా బుధ వారం సాయంత్రం గాలి వాన బీభత్సం సృష్టించింది. పలు గ్రామాల్లో ఇంటి పైకప్పులు లేచి పోయాయి. దీంతో తీవ్రంగా నష్ట పోయారు. కర్జెల్లి గ్రామంలో రౌతు బందయ్య, కోడిపె భీమక్క, ఎనగుంతల పోశన్న, రౌతు శంకర్, సంజీవ్‌లకు చెందిన ఇంటిపైకప్పు రేకులు లేచి పడ్డాయి. పలువురు ఇళ్లలో అమర్చిన రేకులపై ఉన్న బండలు పడడంతో పై కప్పులు దెబ్బతిన్నాయి.



దహెగాంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో పలు ఇళ్లలోకి వరద నీరు చేరింది. దీంతో పా టు ప్రధాన రహదారిపై గుంతల్లో నీరు చేరింది. అలాగే పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): కెరమెరి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): దహెగాం మండల వ్యాప్తంగా బుధవారం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ధాన్యంపు రాశులపై కప్పిన కవర్ల గాలి దుమారానికి ఎగిరి పోయి ధాన్యం తడిసి ముద్ద అయింది. మండలంలోని హత్తిని, దహెగాం, కల్వాడ, కుంచెవెల్లి, చంద్రపల్లి, ఒడ్డుగూడ, గిరివెల్లి, ఖర్జీ, లగ్గాం, అయినం, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి పోయింది. వర్షం కారణంగా మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిచి పోయింది.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులు వ్యాపించి కురిసిన వర్షంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత కొద్ది రోజులుగా ఎండల తీవ్రతతో ఉక్కపోత భరించలేని ప్రజలకు ఉపశమనం లభించింది. పాపన్‌పేట, తలాయి, సోమిని, మొగవెల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో భారీ, మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): మండలవ్యాప్తంగా బుధవారం కురిసిన భారీ వర్షం కురిసింది. ధాన్యంరాసులపై గలి దుమారానికి ఎగిరిపోయాయి. హత్ని, దహెగాం, కల్వాడ, కుంచవెల్లి, చంద్రపెల్లి, ఒడ్డుగూడ, గిరివెల్లి, లగ్గాం, అయినం, గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోయిన ధాన్యం రాశులు, ధాన్యం నింపిన ంచులు తడిసి పోయాయి. ఆరుగాలంశ్రమించి పండించిన ధాన్యం కళ్ల ముందే తడిసిపోయిందని రైతులు కంట తడిపెడుతున్నారు. ఈదురు గాలులకు వర్షానికి దహెగాం మండలంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా బుధవారం ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులపై కప్పిన కవర్లు ఈదురు గాలులకు లేచి పోయి తడిసి ముద్ద అయింది. ఎల్లూరు ఆశ్రమ పాఠశాల సమీపంలో విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేక పోవడంతో ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో దుకాణాల ముందు వరద నీరు చేరడంతో ఇబ్బందులు పడ్డారు.



చింతలమానేపల్లి మండలంలో కూలిన రేకులు



సిర్పూర్(టి)లో కురుస్తున్న వర్షం



దహెగాంలో ఇంటి ముందు చేరిన వరదనీరు

లక్ష్యాలను పూర్తి చేయాలి



ఉపాధి పనులు పరిశీలిస్తున్న డీఆర్‌డీవో దత్తారాం

బెజ్జూరు, మే 21 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని డీఆర్‌డీవో దత్తారాం అన్నారు. బెజ్జూరు గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీలకు కల్పిస్తున్న సదుపాయాలపై కూలీలను అడిగి తెలుసుకున్నారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో పశువుల పాకలు, ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పని చేసిన కూలీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ ఏడాది నిర్దేంచిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో రాజన్న, ఈసీ రజినికాంత్ తదితరులు ఉన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి



వివరాలు తెలుసుకుంటున్న జువైనల్ జస్టిస్ చైర్‌పర్సన్ అనంతలక్ష్మి

ఆసిఫాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని జువైనల్ జస్టిస్ చైర్‌పర్సన్ అనంతలక్ష్మి అన్నారు. కోర్టు ప్రాంగణంలో బుధవారం నాల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం 2025పై జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ యువరాజాతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో బాల్య వివాహాల నిర్మూళనకు తీసుకుంటున్న చర్యలను డీసీపీవో మహేష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బాల్య వివాహాల నిలుపుదలకు ఇక నుంచి ఇంజక్షన్ ఆర్డర్లను జారీ చేస్తామని చెప్పారు. ప్రతీ బాల్య వివాహాన్ని ఇంజక్షన్ ఆర్డర్ ద్వారా నిలుపుదల చేసేందుకు తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. బాల్య వివాహేలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పిల్లలపై లైంగిక దాడుల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని తెలిపారు. సమావేశంలో డీసీపీవో మహేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్, మే 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలో జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో యాదయ్య అన్నారు. స్థానికంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు.. పరీక్షాల కేంద్రాల వద్ద పోలీసు బందో బస్తు, తాగునీరు, విద్యుత్, తదితర సౌకర్యాలు కల్పించామని చెప్పారు. సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని సూచించారు.

నిబంధనలు పాటించాలి

కాగజ్‌నగర్ టౌన్, మే 21 (ఆంధ్రజ్యోతి): కబేళా నిర్వహకులు నిబంధనలు పాటిం చాలని, బక్రీద్ పండుగ సందర్భంగా పశువైద్యులు అనుమతించిన పశువులను మాత్రమే కబేళాలకు తరలించాలని కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం అన్నారు. స్థానికంగా కబేళా నిర్వాహకులకు బుధవారం అవగాహన కల్పించారు. కబేళాల నిర్వాహకులు గోవులను ఎట్టి పరిస్థితుల్లో కబేళాలకు తరలించవద్దన్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఎటువంటి సమా చారం ఉన్న పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పశువైద్యాధికారి పరిమళ మాట్లాడుతూ బక్రీద్‌కు ఉపయోగించే పశువులను తమ వద్దకు తీసుకువస్తే పరీక్షించి ధ్రువీకరణ పత్రం అందజేస్తామని తెలిపారు. సమావేశంలో టౌన్ సీఐ ప్రేమ్‌కుమార్, ఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.